## హెడ్ కానిస్టేబుల్ మృతి బాధాకరం : డిసిపి రాజేష్


పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిసిపి

**కడ్తాల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లయ్య గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మరణించారు. విధులు నిర్వహిస్తున్న మల్లయ్య మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని శంషాబాద్ డిసిపి రాజేష్, సిఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్ అన్నారు. అల్మాస్గూడ హైదరాబాద్‌లోని మల్లయ్య పార్థీవ దేహాన్ని డిసిపి రాజేష్ సందర్శించి పోలీస్‌లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆరోగ్య సంబంధ రిత్యా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ హాట్ స్ట్రోక్‌తో రాత్రి సమయంలో చనిపోవడం బాధాకరమని డిసిపి అన్నారు. ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్ పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలి

**షాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** అదాని కేసు దర్యాప్తు వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి వీడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం నగరం లో ఈడీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....అదాని కేసు దర్యాప్తు వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యదోరణి వీడాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు పొన్న వెంకట్‌రెడ్డి, రవీందర్‌నాయక్, రాఘు వేందర్, రాజేందర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ ఉన్నారు.


ఈడీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# రైతురుణ మాఫీకి నిరసన సెగ


పట్టణ శివారులో నాన్ లేఅవుట్ ప్లాట్లను పరిశీలిస్తున్న అధికారులు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### ఎల్ఆర్ఎస్ కోసం అధికారుల కసరత్తు
### షాద్‌నగర్ ఆర్డీఓ సమక్షంలో సమీక్ష
### శివారులోని నాన్‌లేఅవుట్ ప్లాట్ల పరిశీలన

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 22, (ప్రభాతవార్త) :** భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని షాద్‌నగర్ ఆర్డీఓ మాధవరావు మున్సిపల్ కమీషనర్ చీమ వెంకన్నలు ఆదేశించారు. గురువారం షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఎల్ఆర్ఎస్ సమీక్షా సమావేశానికి స్థానిక ఆర్డీఓ మాధవరావు, ఆర్‌డబ్ల్యూఎస్ రెవెన్యూ శాఖలకు సంబంధించిన తదితర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని నాన్ లేఅవుట్ ప్లాట్లను అధికారుల బృందం పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును అధికారులు పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన సందర్భంగా గమనించిన అంశాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా


రెవెన్యూ సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తున్న అధికారులు

పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ ఆప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకో వాలని అధికారులు సూచించారు. దరఖాస్తుదారులను అనవ సర ఇబ్బందులకు గురిచేయకూడదని, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రైవేటు స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలన్నారు. నాళాలు చెరువులు కుంటలు ఇతరత్రా ప్రజాప్రయోజనాలకు సంబంధించిన స్థలాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. షాద్‌నగర్‌లో దాదాపు 15 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఉన్నాయని ఇందులో 3000 ధరఖాస్తులు క్లియర్ అయ్యాయని మున్సిపల్ కమీషనర్ వెంకన్న తెలిపారు. ఇంకా 12 వేల 834 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు స్పష్టం చేశారు. 2020లో ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను తీసుకొచ్చారు. ఇందుకోసం గ్రామలు, పట్టణాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్‌లో భాగంగా అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం ఇప్పుడు కల్పించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు సిబ్బందికి ఆదేశించారు.

## ఎలాంటి అంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు

**షాద్‌నగర్, ఆగస్టు 22, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. నటరాజన్ నేతృత్వంలో జరిగిన రైతు రుణమాఫీ ధర్నాకు మాజీ స్పీకర్ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. ఒకప్పుడు తెలంగాణ అంటే ఆత్మహత్యలు, సాగు, తాగు, నీటికి నోచుకోక, అవమానాలకు, అన్యాయాలకు గురైన ఆ నాటి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పట్టిన దుర్గతి అని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ


లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు పాలాభిషేకం చేశారు. ఇద్దరు రైతులు తమకు రుణమాఫీ రాలేదంటూ ధర్నాలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, టీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యలక్ష్మీ, ఉమాదేవి, దేవేందర్‌యాదవ్, తాండ్ర వెంకట్‌రెడ్డి, రాయికల్ వెంకట్‌రెడ్డి, మహమ్మద్ ఎజాజ్, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, భీష్మ రామకృష్ణ, లక్ష్మీనారాయణగౌడ్, మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్ ఈగ వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పిల్లి శేఖర్, మానస యాదగిరి, చెట్ల నర్సింలు, సలీం, గుండు ఆశోక్, శీలం శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రఘునాథ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ మాధవిరవీందర్, యారం శేఖర్‌రెడ్డి, యాదయ్య, మన్నె నారాయణయాదవ్, నక్కల వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

### అడ్డగోలు అంక్షలతో కాంగ్రెస్ రైతులకు మోసం

**కొడంగల్, అగష్టు 22ప్రభాతవార్త** అడ్డగోలు అంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలు విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ పిలుపు మేరకు గురువారం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఎలాంటి అంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసమని, కాంగ్రేస్ పూర్తి చేశామని చెప్పుకుంటున్న రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిగా బోగస్ అని పేర్కొన్నారు. మెనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం, ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పింది 40వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49వేల500 కోట్లు, కేబినెట్‌లో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు ఇటీవలే ప్రకటించింది మాత్రం 18,900 కోట్లు మాత్రమేనని తెలిపారని. కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించినట్లుగా చేసిన రుణమాఫీ 17,934కోట్లతో కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే లబ్ది చేకూరిందన్నారు. రైతు రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం స్దానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సత్యనారాయణకు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్‌కుమార్‌లకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, విష్ణువర్దన్‌రెడ్డి, భీములు, దేశ్యానాయక్, పకీరప్ప, మహిపాల్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, చంద్‌పాషలతో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


కొడంగల్‌లో బీఆర్ఎస్ ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి


ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

### కొర్రీలు పెట్టకుండా రైతులందరికి రుణ మాఫీ చేయాలి

**వికారాబాద్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** కొర్రీలు పెట్టకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. గురువారం రైతు రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, కృష్ణ, నాయకులు మేక చంద్రశేకర్ రెడ్డి, రాంరెడ్డి, దేవదాసు, సుభాన్ రెడ్డి, అనిల్, గిరిష్ కోఠారీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలి

**శామీర్‌పేట, ఆగస్టు 22, ప్రభాతవార్త** షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు రైతు రుణమాఫీపై నిరసన తెలుపుతూ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మర్ ఆర్. మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది రుణమాఫీ కాదని నామమాత్రంగ జరిగినట్లు చెప్పవచ్చున్నారు. 2లక్షల రుణమాఫీ చాలా మందికి రాలేదన్నారు. రుణమాఫీ మోసం తప్ప ప్రచారం మాత్రమేనని అని ఆయన విమర్శించారు. శామీర్‌పేట మం డల బిఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్‌రెడ్డి మాట్లాడు తూ రుణమాఫీ రైతులందరికి అందే వరకు బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, ఎంసిపల్లి మండల బిఆర్ఎస్ అధ్య క్షులు జి. మల్లేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మండలాల బిఆర్ఎస్ నాయకులు టి. అనిల్‌రెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### రుణమాఫీపై చర్చకురా..తెల్చుకుందాం

**చేవెళ్ళ, ఆగస్టు 22, ప్రభాతవార్త** రైతు ఋణమాఫీపై చర్చిందేం దుకు సెక్యూరిటి లేకుండా గ్రామాల్లోకి దమ్ముంటే రా..తెల్చుకుందామని సిఎం రెవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సవాల్ చేశారు. రుణమాఫీ జరిగిదో..లెదో.. గ్రామాల్లోకి వెళ్లి అడుగుదాం రా.. అని కెటిఆర్ సవాల్ విసిరారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఆర్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అద్వర్యంలో గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. షాబాద్ చౌరస్తా నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూ ర్‌రాజు, మాజీ డిప్యూటి సిఎం మహముద్ అలీ, శాసస మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్‌లు పాల్గోన్నారు.

### మాటల మాంత్రికుడు సిఎం రేవంత్‌రెడ్డి

సిఎం రెవంత్‌రెడ్డి మాటల మాంత్రికుడని తిమ్మినిబ మ్మి.. బమ్మిని తిమ్మి చేయగల సమర్దుడని, పెద్ద పెద్ద మాటలు చేప్పి అదికారంలోకి వచ్చిన సిఎం రెవంత్‌రెడ్డి ఇచ్చిన హమిలను మరిచిపోయాడని మాజీ మంతి సబితా రెడ్డి విమర్శించారు. రైతులను నట్టెన ముంచిన పార్టీ కాం గ్రేస్ పార్టీ అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, కార్పోరేషన్ మాజీ చైర్మన్ నారాయణ, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపిపిలు బాల్‌రాజ్, అవినాష్‌రెడ్డి, అనంతరెడ్డి, జంగం శివప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

### నేను రైతు రుణమే తీసుకోలేదు

**షాద్‌నగర్‌రూరల్ ఆగస్టు 22, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పూర్తిగా అబద్దాలు మాట్లాడుతున్నారని, అసలు తాను రైతు రుణమే తీసుకోలేదని కానీ రుణం తీసుకున్నట్లు కొందరు మాట్లాడుతుండటం మంచి పద్దతి కాదంటూ షాద్ణగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. రైతులకు అందరికీ రుణమాఫీ చేయని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణంలో జరిగిన రుణమాఫీ ధర్నా స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చేసిన విమర్శలకు చురకులు అంటించారు. తను రైతు రుణం తీసుకోలదని అనవ సరంగా తాను రుణం తీసుకొని దానికి ప్రభుత్వం నుంచి మాఫీ అయినట్లు మీడియాకు చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారుబీఆర్ఎస్ పార్టీ నా యకులు కార్యకర్తలు, మహిళానేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## మూడు గ్రామాలను మేడ్చల్‌లోనే ఉంచాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలంలోని మూడు గ్రామాలను మేడ్చల్ జిల్లాలోనే ఉంచాలని వేరే ఇతర జిల్లాలో కలుపొద్దని కోరుతూ అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు గురువారం రాష్ట్ర మంత్రులను విడివిడిగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాలకు చెందిన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి తదితరులు కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను విడివిడిగా వారి నివాసాల్లో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. తమ గ్రామాలను మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోనే ఉంచాలని వేరే ఇతర జిల్లాలో కలుపొద్దని వారు మంత్రులను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుశాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్మాన్, నాయకులు చిలక మారి మహేశ్, గుమ్మడి ప్రవీణ్, కాసుల వెంకటేశ్ తదితరులు న్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న జేపీసీ నాయకులు

## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

### జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**బొంరాస్‌పేట్, ఆగష్టు 22ప్రభాతవార్త** బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి సూచించారు. గురువారం బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన అకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లో రకార్డులను పరిశీలించారు. కేసులపై ఆయన విచారించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛంధంగా లేదా దాతల సహకారంతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకుంటే చోరీలకు పాల్పడే దింగలను గుర్తించి దొంగతనాలను నివారించవచ్చని అన్నారు. ఇటీవల నాందార్‌పూర్ గ్రామంలో యాక్సిడెంట్‌గా చిత్రీకరించిన గుప్త నిధుల కేసులో చాకచక్యంగా వ్యవహరించిన బొంరాస్‌పేట్ కానిస్టేబుల్‌లు శ్రీనివాస్‌గౌడ్, బాలు గౌడ్‌లను అభినందించి వారికి నగదు బహుమతిని అందించారు. జిల్లాలో అంతరాష్ట్ర దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని దొంగతనాల నివారణకు ప్రజలు గ్రామాలలో సీసీ కెమోరాల ఏర్పాటు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాతల సహకారం తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్‌అండ్‌బి, హైవే అధారిటితో సంప్రదింపులు చేపడుతామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. యువత సమస్యలు వస్తే ఆత్మహత్యలకు పాల్పడకుండా బతికి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పరిగి డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రహుఫ్, ఏఎస్ఐలు కమాల్‌రెడ్డి, రాములు, సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, బాలుగౌడ్, కిషన్, రెడ్యానాయక్, గోపాల్, నర్సిములు, ఖాదర్, సౌమ్యగౌడ్, సమంత, సౌమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

## పాలబావి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

**బొంరాస్‌పేట్, ఆగష్టు 22ప్రభాతవార్త** బాపల్లి తండాలో గల నూతన గ్రామపంచాయతీ సీత్యానాయక్ తండా స్దానంలో అత్యధిక జనాభ కలిగినటువంటి పాలబావి తండాను గ్రామపంచాయతీగా చేయాలని పాలబావి తండావాసులు గురువారం స్దానిక ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పాలబావి తండాలో సుమారు 300మంది జనాభా ఉన్నా మా తండాకంటే అతి తక్కువ జానాభా 165 మంది ఉన్న సీత్యానాయక్ తండాను గత ప్రభుత్వం గ్రామపంచాయతీగా గుర్తించిందని వారరు తెలిపారు. సీత్యానాయక్ తండా తమ తండాకు 6కిలోమీటర్ల దూరంలో ఉండడంతో పాటు రెండు గ్రామపంచాయతీలను దాటి సీత్యానాయక్ తండాకు వెళ్లాల్సి వస్తుందని వారు వాపోయారు. దీంతో తండావాసులకు ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా సీత్యానాయక్ తండాను గ్రామ పంచాయతీగా తొలగించి అత్యధిక జనాభా కలిగి ఉన్న పాలబావి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేగాక పాలబావి తండాకు అతి సమీపంలో ఉన్న అనంత పూర్‌ను కలిపి పాలబావి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని


ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న పాలబావి తండా వాసులు

# డ్వాక్రా, చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

**40 రోజుల పాటు ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగనున్న ప్రదర్శన**

**ముషీరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** శ్రీసాయి స్వశక్తి మహిళ సాధికారత కమిటీ ఆధ్వర్యంలో డ్వాక్రా మరియు చేనేత హస్త కళా ప్రదర్శన ప్రారంభం అయింది. గురువారం సాయంత్రం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదగా ప్రారంభించబడిన ఈ ప్రదర్శన 40 రోజుల పాటు అంటే సెప్టెంబర్ 29 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో దేశంలోని పలు రాష్ట్రాల నుండి చేనేత, డ్వాక్రా మహిళలు పాల్గొంటారని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల డ్వాక్రా మరయు చేనేత కార్మికులచే తయారు చేయబడిన ఉత్పత్తులు నేరుగా ఈ ప్రదర్శనలో అమ్మకాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గద్వాల్, వెంకటగిరి, ధర్మవరం, పోచంపల్లి, ఉప్పాడ పట్టుచీరలు, చీరాల, ఖాదీ, కాటన్ ప్రింటెడ్, పోచంపల్లి బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్, మంగళగిరి కాటన్ చీరలు, వరంగల్ టవల్స్, పెడన కలంకారి, వరంగల్ దర్రీస్, భాగల్‌పూర్ సిల్క్,


ప్రదర్శనను ప్రారంభిస్తున్న తెలంగాణ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ

గుజరాత్ డిజైన్ టాప్స్, లక్నో చికాన్ వర్క్, మురాదాబాద్ బ్రాస్, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, డోర్ కర్టెన్స్, డోర్ మ్యాట్స్, స్టోన్ జ్యూవెలరీ, ముత్యాలు, 1గ్రాము గోల్డ్ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆసక్తి కలిగిని వారంతా తప్పకుండా ఈ ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజర్ కంభంపాటి పద్మజ విజ్ఞప్తి చేశారు.

## పాతబస్తీ దూద్‌బౌలికి బస్సులు పునరుద్ధించాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి**


రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్

**చార్మినార్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కరోనా సమయంలో హైదరాబాద్ పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి నిలిపి వేసిన ఆర్‌టిసి బస్సులను తిరిగి పునరుద్ధించాలని కోరుతూ గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) వినతి పత్రం అందజేశారు. కరోనా మహమ్మారి రాక ముందు పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి దూద్‌బౌలి నుంచి దిల్‌షుక్‌నగర్ వరకు 72డి/బి, సికింద్రాబాద్ వరకు 8 డి/బి, అదే విధంగా దూద్‌బౌలి నుంచి కోఠి వరకు 73 నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవని, కరోనా తర్వాత ఈ మూడు రూట్లలో ఒక్క బస్సు కూడ నడవ నందున దూద్‌బౌలి వాసులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని రాజేష్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై మంత్రి ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని మంత్రి హామి ఇచ్చారని పులిపాటి రాజేష్ కుమార్ తెలిపారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని అన్ని పాఠశాలలో నిర్వహించాలి : డిఇఓ ఆర్ రోహిణి


కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా విదానయశాఖాధికారిణి ఆర్. రోహిణి

**చార్మినార్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి అన్నారు. ఆగష్టు నెల 23వ తేదీన జరగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి జాతీయ అంత రిక్ష దినోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగష్టు నెల 23వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని తప్పకుండ నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డిఇఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సైన్సు అధికారి సి. ధర్మేందర్ రావు, ప్లేన్‌టోరి సొసైటీ ఇండియా డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, నవం ఫౌండేషన్ ప్రాజెక్టు అధికారి శ్రావణ్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు ఉమ, ఖానీజా ఫాతిమాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిటీ కళాశాల చౌరస్తాలో అన్నదానం


కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్, యాదవ్ సంఘాల ప్రతినిధులు

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సంఘ సేవకుడు గోపాల శంకరయ్య యాదవ్ వర్ధంతి సందర్భంగా గురువారం పాతబస్తీ సిటీ కళాశాల చౌరస్తా తాటిమైసమ్మ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రి గోపాల శంకరయ్య యాదవ్ పేరు మీద పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గోపాల శంకరయ్య యాదవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాసన యాదవ్, కమల్ కిశోర్ శర్మ, నీరజ్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు గోపీ యాదవ్, మల్లేష్ యాదవ్‌తో పాటు యాదవ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన


హోమం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూలో నాగశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పున: నిర్మాణ పనులకు గ్రామ పెద్దలు కొలన్ లీడర్ నర్సింహారెడ్డి, కోలన్ జనార్ధన్ రెడ్డి, కోలన్ రాజ్ మోహన్‌రెడ్డి, కోలన్ రుక్కారెడ్డి, కోలన్ జైరంరెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ దేవాలయం ఎంతో మహిమాన్వితంగా దినదినాభివృద్ధి చెందుతుందని, ఈ అలయ పున: నిర్మాణ పనులను తిరిగి తన చేతుల మీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురునాథ్, చుక్క సత్యనారాయణ, మురళి, మధు, సమ్మిరెడ్డి, నవీన్, బాల, నాగరాజు, శ్రీలత, పద్మ, నిర్మల, ప్రకాష్ జగన్ మోహన్‌రావు, జిఎస్ఎన్‌రావు, సత్యనారాయణ, వీరారెడ్డి, మహేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఐక్యత కోసం అహర్నిశలు కష్టపడతా

**- జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్**


రంగారెడ్డి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడిగా నియమిత పత్రంను అందుకుంటున్న శ్రీనివాస్ ముదిరాజ్.

**నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ముదిరాజ్‌ల ఐక్యత కోసం అహర్నిషలు కష్టపడుతానని రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ చేతుల మీదుగా ఉపాధ్యక్ష నియామక పత్రంను శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని బిసిలందరిలో ముదిరాజ్‌ల జనాభా ఎక్కువగా ఉందని, అయినా రాజ్యాధికారంలో వెనుకబడిపోయామన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముదిరాజ్‌లను అన్ని పార్టీలు వాడుకొని వదిలేయడం వల్ల, ముదిరాజ్‌లలోని అనైక్యత వలన ఇన్నాళ్లు వెనుకబటుకే గురయ్యామన్నారు. గ్రామాలలో నేటికీ ముదిరాజ్ బిడ్డలు చదువులకు దూరంగా ఉంటూ ఇతర పనులు చేసుకుంటున్నారన్నారు. పేద ముదిరాజ్‌ల విద్యాభ్యాసం కోసం ముదిరాజ్ సంఘం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. జిల్లా మొత్తం తిరిగి కుల సభ్యులలో ఐక్యతను పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి : జక్కుల మహేశ్వర్‌రెడ్డి

**కంటోన్మెంట్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాండ్ చేశారు. గురువారం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పిలుపు మేరకు గురువారం బోయిన్‌పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హసీన్‌ఖాన్, మీనా భాస్కర్, పద్మ, విజయ్, హరీఫ్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కోసం చెరువు పరిశీలన


చెరువును పరిశీలిస్తున్న చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నాగోల్ చెరువులో వినాయక నిమర్జనం కొరకు సౌకర్యాల ఏర్పాట్లను గురువారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్ పరిశీలించారు. నాగోల్ కొలనులో వివిధ ప్రాంతాల నుండి వచ్చే వినాయకుల నిమర్జనానికి సంబంధించిన సౌకర్యాలను ఏర్పాట్లు చెయ్యాలని పోలీసు శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని, విద్యుత్‌శాఖ అధికారులు వైర్ల పట్ల పలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం పనిచేస్తే వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జగదీష్, సిఐ సుధీర్‌కృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్, ఈఈ రమేష్‌బాబు, ఏఈ రాకేష్, శ్రీనివాస్, నాయకులు సంజీవ ఒడ్డి, రావుల శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, నవీన్, సంతు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు, వీధికుక్క కాటు నివారణ చర్యలపై అవగాహన


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అధ్యక్షతన కుక్కకాటు నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కు క్కకాటు నియంత్రణ, పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 100 శాతం, వీధి కుక్కల కాటు నియంత్రణ, రేబిస్‌వ్యాధి నివారణ కొరకు సంబంధించిన అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా, ఉప్పల్, హయత్నగర్, ఎల్‌బినగర్, సరూర్‌నగర్ సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లు, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, సీనియర్ ఏంటో మోలోజిస్ట్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ), పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డు

**నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పదేళ్ల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డుపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే... గండిపేట మండలం కోకాపేట సన్‌షైన్ అపార్టుమెంట్‌లో రనాజ్‌టయే సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ అపార్టుమెంట్‌లోని ఐదో తరగతి చదువుతున్న పదేళ్ల బాలిక గురువారం బయటకు వస్తుండగా సెక్యూరిటీ గార్డు అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో భయపడి పోయిన బాలిక తల్లికి జరిగిన విషయంను తెలిపింది. బాలిక తల్లిదండ్రులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సెక్యూరిటీ గార్డుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## చైన్ స్నాచర్‌ను పోలీసులకు పట్టించిన స్థానికులు

**నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కిరాణ షాపుకు వస్తువులు కొనేరదుకు వచ్చినట్లు నటించి, మహిళ మెడలోని మూడు తులాల బంగారు గొలుసు తెంచుకెళ్తున్న స్నాచర్‌ను స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. దేహశుద్ధి చేసి 3.తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. వివరాలలోకి వెళితే... గండిపేట మండలం గంధంగూడ గ్రామం ఫీల్‌గుడ్‌హోం కాలనీలో వరలక్ష్మీ(55) కిరాణం షాపును నిర్వహిస్తుంది. గురువారం ఉదయం ఓ యువకుడు బైక్‌పై వచ్చి సామాగ్రి కొంటున్నట్లు నటించి ఆమె మెడలోని 3.తులాల బంగారు గొలుసు తెంచుకొని పారిపోతుండగా ఆమె వెంబడించి, దొంగ దొంగా అంటూ అరిచింది. చుట్టు పక్కల వాళ్లు అప్రమత్తమై వెంబడించి పట్టుకొని, ఆమె గొలుసును లాక్కున్నారు. దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సదరు దొంగను అదుపులోకి తీసుకున్నారు. ఈ తతంగమంతా సిసి కెమెరాలలో రికార్డు అయ్యింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు తొలగించిన వ్యక్తిపై కేసు నమోదు

**పంజగుట్ట, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ఉద్దేశ్యంతో ప్రభుత్వ స్థలంలో ఉన్న హెచ్చరిక బోర్డులు తొలగించారనే ఆరోపణతో ఓవ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. షేక్‌పేట మండల తాసిల్దార్ అనితారెడ్డి షేక్‌పేట మండలం వినోభానగర్‌లోని ప్రభుత్వ స్థలంలో రాజేశ్వర్ అనే వ్యక్తి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ భూమి రెవెన్యూ ల్యాండ్‌బ్యాంక్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్లాటును క్రమబద్ధీకరించాలంటూ ఓ యువతి పేరుతో ధరఖాస్తు రాగాఅధికారులు పరిశీలించి తిరస్కరించారు. అప్పటి నుండి ఈ 200 గజాల స్థలం ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇటీవలే రాజేశ్వర్ అనే వ్యక్తి ఈ స్థలంలో ప్రవేశించి అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించగా అధికారులు వాటిని తొలగించారు. ఫిలింనగర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వేరు వేరు ప్రమాదాల్లో ఇరువురి మృతి

**హయత్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** వేరు వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కుషాయిగూడకు చెందిన పాండురంగారావు భార్య ఎన్. విజయలక్ష్మి(47) బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత పెద్దఅంబర్‌పేట సమీపంలో రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి ఎల్.బి.నగర్ వైపు స్విఫ్ట్ కారు(ఎపి40 ఎడి1566) అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మరో ప్రమాదంలో బైక్ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామానికి చెందిన ఎస్. నర్సింహ కుమారుడు మహేష్(27)బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1.40 గంటలకు నగరం నుంచి మల్కాపురంకు హోండాషైన్ బైక్‌పై వెళ్తున్నాడు. లక్ష్మారెడ్డి పాలెం సమీపంలో అతని బైక్ అదుపుతప్పి పడిపోయాడు. ప్రమాదంలో గాయాలపాలైన అతన్ని స్థానికులు హయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రి తరలించగా... చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు


శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రామంతాపూర్ గణేష్‌నగర్‌లోని శ్రీ రాఘవేంద్రస్వామి 353వ ఆరాధన ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, బిజెపి కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం. రజితరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎం.ఎస్. రమేష్, విచరణకర్త బండి వినయ్, ఉపేందర్‌రెడ్డి, గురురాజా, విజయ్ విఠల్, శ్రీనివాస్‌దేశాయ్, అనుమేష్ కులకర్ణి, కేశవ్, బార్గెస్, సందీప్, అకారపు అరుణ్, భాస్కర్, గరిక సుధాకర్, రఘు, సతీష్‌గౌడ్, సచిన్, బాబు, బిజెపి సీనియర్ నేతలు తిందేరు హన్మంతరావు, గడం సాయికిరణ్, బిజెపి డివిజన్ కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డు నమోదు

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

డయాబెటిస్ మెల్లిటస్‌తో జీవిస్తున్న రోగులకు గ్లైసెమిక్ హ్యాపీనెస్ అనే కాన్సెప్ట్‌పై డాక్టర్ రెడ్డీస్ ఎండోక్రినాలజిస్టులు, డయాబెటాలజిస్టులతో కలిసి పనిచూస్తూ, డాక్టర్ రెడ్డీస్ భారత బృందం గ్లైసెమిక్ ఆనందాన్ని కొలిచేందుకు ఒక సాధనాన్ని అభివృద్ధి చేసింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చేరిన బృందం అతిపెద్ద మొజాయిక్ బ్రోచర్ (లోగో) ఇన్‌స్టాలేషన్ 162 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది, గ్లైసెమిక్ హ్యాపీనెస్ స్కేల్‌పై భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణ నిపుణుల అభిప్రాయాన్ని దానిపై పొందుపరిచారు. మధుమేహం నిర్వహణలో మానసిక సామాజిక శ్రేయస్సు పాత్రపై దృష్టిని ఆకర్షించడం ద్వారా రోగులు, వైద్యులు సంరక్షకుల్లో గ్లైసెమిక్ ఆనందం గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానిన నిర్వహించారు. 7500 కన్నా ఎక్కువ హెచ్‌సిపిలతో పంచుకున్న గ్లైసెమిక్ హ్యాపీనెస్ పరికరంతో 30వవేల మంది రోగులు ప్రయోజనం పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ హెడ్ ఇండియా బిజినెస్ సందీపన ఖండేల్వాల్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ మధుమేహ రాజధాని, భారతదేశాన్ని ప్రపంచ మధుమేహ సంరక్షణ రాజధానిగా మార్చే దిశగా తామ ప్రయత్నిస్తున్నామన్నారు. డయాబెటిస్ మెల్లిటస్ నిర్వహణకు సంపూర్ణ విధానానికి మానసిక సమాజిక కారకాలపై శ్రద్ధ ముఖ్యమైనదని, అందువల్ల గ్లిమి, రెక్లైడ్, రెక్లిమెట్, డాఫ్లో వంటి ఔషధాలతో కూడిన బలమైన మధుమేహం పోర్ట్‌ఫోలియోతో పాటు, గ్లైసెమిక్ ఆనందం ప్రాముఖ్యతను ప్రోత్సహించడం, రోగులు, హెచ్‌సిపిలు, సంరక్షకులలో ఈ మొదటి ఆఫ్ ద్వారా దాని గురించి అవగాహన పెంచడం మా లక్ష్యంలో భాగంగా ఈ రకమైన ప్రయత్నం చేశామన్నారు.

## బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా


ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు, రైతులు

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, రైతులు కార్యాలయం ఆవరణలో బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం రుణమాఫీపై బిఆర్ఎస్ డిమాండ్‌కు సంబంధించిన పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు హమీద్, బడంగ్‌పేట్ ఫ్లోర్ లీడర్ సూర్జగంటి అర్జున్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప ్షన్ సభ్యులు, నాయకులు సంరెడ్డి వెంకట్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు పెద్దబావి మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వెన్నెముక చికిత్సల అత్యాధునిక పరికరాలు

**పంజగుట్ట. ఆగస్టు 22 (ప్రభాతవార్త):** కష్టతరమైన వెన్నుముక శస్త్ర చికిత్సలకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ విశ్వసేనరెడ్డి తెలిపారు. గురువారం బంజారాహిల్స్‌లోని స్టార్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక రోడ్డు ప్రమాదాలు, జీవనశైలి, పెరుగుతున్న ఊబకాయ శాతం కారణంగా ప్రజలు అధికంగా వీపు, వెన్నుముక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో చాలామంది బాధితులు తాత్కాలిక నొప్పి నివారణ కొరకు స్వల్పకాలిక ఉపశమనాన్ని అందించే నొప్పి నివారణ మందులు, ఫిజియో థెరపీని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. స్టార్ ఆసుపత్రి అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ అందుబాటులోకి తీసుకురావడం వలన మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియ ద్వారా ఇది శరీరానికి తక్కువ గాయంతో వేగంగా ఉపశమనాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, రోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

11కేవీ శ్రీ హోమ్స్‌ఫీడర్‌లో క్రాంతినగర్ కాలనీ, శ్రీహోమ్స్ కాలనీ, దర్బార్ ప్రధాన రహదారి బాచుపల్లి సిగ్నల్స్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.



సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మాధవ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ఉండాలి : డా.శ్యాంసుందర్ రెడ్డి


ర్యాలీ నిర్వహిస్తున్న అనిబిసెంట్ కళాశాల విద్యార్థులు, సెక్రెటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనిబిసెంట్ మహిళా కళాశాల సెక్రటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన సంఘటనను నిరసిస్తూ దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబిసెంట్ మహిళా కళాశాల ఆధ్వర్యంలో భారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజవల్లి మాట్లాడుతూ విద్యార్థులు దేనికి భయపడకుండా ముందుకు వెళ్లాలన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో కళాశాల విద్యార్థులు ప్లకార్డులు ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ. రవీందర్, అనిల్, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక : డిఇ సురేష్

**మలక్‌పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేది శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వనస్థలిపురం సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చంపాపేట్ డివిజన్ విద్యుత్ శాఖ డీఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజీఆర్‌ఎఫ్ ఛైర్‌పర్సన్, టెక్నికల్ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, కస్టమర్స్ ఎఫైర్స్ సభ్యులు తదితరులు హాజరవుతారని తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లుల హెచ్చుతగ్గుల వంటి సమస్య గురించి వినియోగదారులు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ సురేష్ తెలిపారు.

## ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేని షెడ్లు కూల్చివేత

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా నిర్మించిన షెడ్లను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. డిసి అంజనేయులు ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ ఎసిపి వెంకటరమణ, టిపిఎస్ సురేష్ ఆధ్వర్యంలో పలువురు అధికారులు, సిబ్బంది జెసిబి సహాయంతో పలు కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అంజనేయులు మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగాయత్‌లో షెడ్లకు అనుమతి లేదని, ఇప్పటికే పలు చోట్ల బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ నిర్మాణాలు చేయవద్దని సూచించారు. అనంతరం ఉప్పల్ రహదారిలో పలు చోట్ల పుట్‌పాత్ ఆక్రమణలు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని వినతి

**ఉప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందమల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు భూయజమానులు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమంలో ఎం. పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ ద్వారా ఆస్తులు కోల్పోయారని, ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించారని, దీంతో భూనిర్వాసితులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మొదటి విడతలో గజానికి రూ.50వేలు చెల్లించారని, తిరిగి మరికొందరికి గజానికి రూ.65వేలు చెల్లించారని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒకే రమైన పరిహారం చెల్లించే విధంగా చూడాలని జిహెచ్ఎంసి కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. దీనిపై వేం నరేందర్‌రెడ్డి వెంటనే స్పందించి గ్రేటర్ కమిషనర్ అమ్రపాలికి ఫోన్ చేసి భూనిర్వాతులకు పరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భూయజమానులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, పూజల ప్రభాకర్, తిక్క ప్రకాష్ పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి : భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ముసరాంబాగ్ డివిజన్ శాతవాహననగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని స్థానిక కార్పొరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శాతవాహననగర్‌లోని పార్కు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కు, ఆసుపత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యుపిఎస్‌సి డాక్టర్ తరుణ్, సిబ్బంది మల్లికార్జున్, ఏడుకొండలు, మధు, నరేందర్, అపర్ణ పాల్గొన్నారు.

## గుర్రంగూడ పోస్టల్ కాలనీలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని గుర్రంగూడ పోస్టల్ కాలనీలో పోచమ్మ విగ్రహావిష్కరణకార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్, జెల్లా రమేష్‌గౌడ్, నర్సింగ్‌రావు, చంద్రయ్య, గణేష్, చంద్రకుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో యుజిడి పనులకు శ్రీకారం

**సరూర్‌నగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ బడంగ్‌పేట్ రోమా ఎన్‌క్లేవ్‌లో, మారుతీ నగర్, బీరప్ప కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీలకు సంబంధించిన పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత కాలనీలవాసులతో కలిసి యుజిడి పనులకు శ్రీకారం చుట్టారు.



కోట్‌పల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## రుణామాఫీ ఎలాంటి అంక్షలు లేకుండా చేయాలి

**కోట్‌పల్లి ఆగస్టు, 22 ప్రభాతవార్త;** రైతులకు రుణాలను ప్రభుత్వం ఎలాంటి అంక్షలు లేకుండా మాఫీ చేయాలని కోట్‌పల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ పిలుపు మేరకు కోట్‌పల్లి మండల కేంద్రంలో గురువారం నాడు రోడ్డుపైనే రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఒకేసారి రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తాం వెంటనే వెళ్ళి అప్పు తెచ్చుకొండి అని ఇచ్చిన హామీని ఎలాంటిఅంక్షలు లేకుండా మాఫీ చేయాలని అయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సర్పంచులు రాంచెందర్, గోడ్డలి మల్లయ్య, కోట్‌పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, కోట్‌పల్లి యూత్ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సిములు, నాయకులు మల్లేశం, పెంటారెడ్డి, హుసెన్, వాహిద్, యువ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



చౌడాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న దృశ్యం

**చౌడపూర్ ఆగస్టు22,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చౌడపూర్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీపై పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన లెక్కలను,చేసిన రుణమాఫీకి పొంతనేలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాందాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల నర్సింలు, యాదయ్య, శివ కుమార్, అశోక్,మాసయ్య,పలువురు బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు విర్రవీగుతున్నారు

**- రైతు రుణమాఫీ ధర్నాలో రాయికల్ బీఆర్ఎస్ నేత వెంకట్‌రెడ్డి**



ధర్నాలో మాట్లాడుతున్న రాయికల్ బీఆర్ఎస్ నేత వెంకట్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 22, (ప్రభాతవార్త) :** మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆయన కుమారులు ఏం చేశారని కాంగ్రెస్ నాయకులు విర్రవీగుతున్నారో చెప్పాలని రైతు రుణమాఫీ ధర్నాలో రాయికల్ బీఆర్ఎస్ నేత వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యాలు చేశారు. షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరుగుతున్న రైతు రుణమాఫీ ధర్నా సందర్భంగా స్థానిక నేత వెంకట్‌రెడ్డి ప్రసంగించారు. కావాలనే ఉద్దేశ్యంతో అంజయ్య ఆయన కుమారులపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎవరేం చేశారో అందరికీ తెలుసని, తమ పాలనలో అంజయ్య ఎన్ని మంచి పనులు చేశారో మీడియాకు, ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ నాయకులు విర్రవీగడం తగదని హెచ్చరించారు. మాటకు మాట చెబుతామని, మీరు దాడులు చేస్తే మేము ఎదురు దాడులు చేస్తామని హెచ్చరించారు. అన్యాయంగా మాట్లాడితే సహించబోమని ఊరుకోమని తెలిపారు. ఈ రోజు అధికారంలో మీరు ఉండవచ్చు మళ్లీ మేము అధికారంలోకి రావచ్చు అధికారంలో వివరం శాశ్వతం కాదన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తగిన పరిణామాలు అనుభవిస్తారని హెచ్చరించారు. మేము కూడా ఎవరేం చేస్తున్నారు ఏం మాట్లాడుతున్నారో అన్ని డైరీలో రాసి పెట్టుకుంటున్నామని తప్పకుండా తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

## రైతులందరికి పంట రుణమాఫీ చేయాలి

**బిఆర్ఎస్ నాయకుల నిరసన ర్యాలీ**

**మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఎలాంటి షరతులు విధించకుండా రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్‌లో బిఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి అనంతరం మేడ్చల్ డిటికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రతి రైతుకు రుణమాఫీ అందిందని, రైతుబంధు సకాలంలో అందాయని తెలిపారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ పార్టీ భాస్కర్ యాదవ్, సింగిల్‌విండో చైర్మన్‌లు సురేష్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కంది, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం పరిసరాలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యంపై, విద్య బోధన, భోజనంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బోధనలో నూతన పద్ధతుల ద్వార బోధించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్‌బధన సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన నారాయణరావుపేటలో గురువారం చోటు చేసుకుంది. సిద్దిపేట రూరల్ పోలీసులు అదించిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణరావుపేట గ్రామానికి చెందిన రాజు(46) నల్ల రత్నా కర్‌రెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నర్సింలు పొలం దున్నడానికి ట్రాక్టర్ తీసుకొని వెళ్లినట్లు తెలి పారు. ఈ క్రమంలో ఆగి ఉన్న ట్రాక్టర్ గేర్‌లో ఉండగా ఆన్ చేయడానికి ప్రయత్నించడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక టైర్ రాజుపై నుంచి వెళ్లడంతో వెంటనే చికిత్స కోసం సిద్దిపేటకు తరలించారు. చికిత్సపొందు రాజు మరణించారు. రాజు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వివరిస్తున్నారు.

# ఘనంగా గ్రామ దేవతల బోనాలు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొత్తూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికలో గురువారం పోచమ్మ బోనాల జాతర ఘనం నిర్వహించుకున్నారు. సాయంత్రం పట్టణ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో బోనాల ఊరేగింపుతో పోచమ్మ ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మందోనిబాయి మైసమ్మ ఆలయం నుండి పోచమ్మ ఆలయం వరకు ఫలహారం బండితో వివిధ రకాల వేషధారాణలతో పోతురాజుల నృత్యాలు ప్రదర్శిస్తూ పోచమ్మ ఆలయం వరకు నిర్వహించారు. పోతురాజుల నృత్యాలు ప్రజలందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో ప్రముఖ పండుగల్లో బోనాలు ఒకటి అన్నారు. ఈ పండుగను ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. బోనాల పండుగ ఆషాడమాసం, శ్రావణమాసంలో ముఖ్యంగా అమ్మవార్లకు నివేదనంగా నిర్వహించబడుతుందన్నారు. పోచమ్మ అమ్మవారిని గ్రామ దేవతగా కొలుస్తారన్నారు. అందువల్ల ఈ పండుగకు ప్రత్యేక స్థానం అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు జె.సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్, కే.సురేందర్, ఇందూరి శ్రీనివాస్, సదానందంగౌడ్, బ్యాగరి యాదయ్య, జె.శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌యాదవ్, రవినాయక్, బండి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, వెంకటేశ్‌గౌడ్, చిలకమర్రి నరసింహ, తేజేశ్వర్, బాలు, గ్రామస్థులున్నారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రాఖీలతో అన్నా చెల్లెలు

## ప్రేమానురాగానికి ప్రతీక రక్షాబంధన్

**కోట్‌పల్లి ఆగస్టు, 22 ప్రభాతవార్త;** అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగానికి అత్మీయత అనుబంధానికి సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగను ప్రతి ఇంటా ఇంటిల్లిపాది అనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ అన్నా తమ్ముల్లు అక్కా చెల్లెలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగా కవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్ ఇంటి ఆడ బిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని దైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమయాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు ..అలా ఏనుగు అంత దైర్యం ఇచ్చే ప్రతి అన్నాలకు చెల్లెలు, రాఖీలు అన్నాకి అలాగే తల్లిగా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకోని అన్నాలకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించుకున్నారు,



అన్నాలకు రాఖీలు కడుతున్న చెల్లెలు

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గుండ్లపోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన డీఈఓ విజయకుమారి

**మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సంస్థల ద్వారా అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని మేడ్చల్ డీఈఓ విజయ కుమారి అన్నారు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమకూర్చిన లైబ్రరీ, సమర్థన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ఫిల్టర్లను గురువారం డీఈఓ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగాచారీ, భారతి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సతీష్, రోటరీ క్లబ్ కంప్యూటర్ బోధకురాలు హరిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు రైతు రుణమాఫీపై ధర్నా చేయడం హాస్యాస్పదం

**-చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్**



రుణమాఫీ అయిన రైతులతో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్

**చౌడపూర్ ఆగస్టు22,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ప్రతిపక్షాలను విమర్శించారు.గత ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతుల బాధలు పట్టించుకోకుండా రైతన్నని మోసి చేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి రుణమాఫీ చేస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు.ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రుణమాఫీ చేస్తుందని,సాంకేతిక లోపాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని,అర్హత ఉండి రుణమాఫీ పొందని వారికి కూడా వ్యవసాయ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకొనే వెసులుబాటును ప్రభుత్వం రైతులకు కల్పించిందని అన్నారు.టీజీబి బ్యాంకు ముందు రుణమాఫీ పొందిన రైతులతో నాయకులు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము,మండల నాయకులు సాయి, వినయ్,మణికంఠ, వాల్య నాయక్,బుచ్చయ్య,లాలు,కాంగ్రెస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**నంగునూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని రాజగోపాల్‌పేట ఎస్ఐ అసిఫ్ అన్నారు. గురువారం రాజగోపాల్‌పేట ఎస్ఐ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన కోల ప్రభాకర్‌గౌడ్, బద్దుల యాదగిరిలు ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో దొంగతనంగా అక్కెన్నపల్లి పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నంగునూర్ శివారులో ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించి వారిపై సుమోటో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



## రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆందోళన

**శంషాబాద్, ఆగస్టు, 22 ప్రభాతవార్త;** రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం శంషాబాద్ మండల కే ంద్రంలో టిఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. మాట తప్పిన ప్రభుత్వ పెద్దలకు రైతుల మొర వినిపించే విధంగా ఆందోళన చేపడతామని అన్నారు. మండల కేంద్రాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం శంషాబాద్ మండల సీనియర్ నాయకులు దిదా ్యల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సచివాలయం ఆవరణలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటిండానికి నిరసనగా తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ డిసిసిబి డైరెక్టర్ ప్యాక్స్ చైర్మన్ బుర్కుంట సతీష్ ముఖ్య అతిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల మోహన్‌రావు కో ఆప్షన్ సభ్యులు గౌస్‌పాష చిన్నగండు రాజేందర్ రాజశేఖర్‌గౌడ్ బిక్షపతి యాదవ్ పరంధాములు విక్కయనాయక్ జిల్లా శ్రీనివాస్ గోపాల్ నాగేష్ మురళి జనార్ధన్ రమేష్ భాస్కర్ జంగయ్య నరసింహ కుమార్ నరేష్ కేశవులు రాజు దిద్యాల ఢిల్లీ శివ జంగయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో కలపడం సమంజసం కాదు

**హైకోర్టును ఆశ్రయించిన గుర్రం పద్మావతి అనంతరెడ్డి**

**శంషాబాద్, ఆగస్టు, 22 ప్రభాతవార్త;** నగర శివారులోని గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న ఆలోచనను వెంటనే విరమించుకోవాలని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గ్రామపంచాయతీలుగా ఉన్న ప్రాంతాలను ఏకంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అన్యాయం జరుగుతుందని తెలిపారు.

## వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నాయకులు

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తే ఉరి అన్న నాయకులు నేడు రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నంత కాలం రైతులను పట్టించుకోకుండా అధికారం కోల్పోగానే రైతుల పేరిట ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. 2014 మొదటి ఎన్నికల్లో అధికారంలోక రాగానే రూ.లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి 10 యేండ్లు గడిచిన రుణా మాఫీ చేయకుండా రైతులను మోసం ఘనత ఆ పార్టీకి దక్కుతుందన్నారు. రైతులకు బేడీలు వేసిన ఘనత కూడా బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. రైతుల పేరుతో బిఆర్ఎస్ ఎన్ని డ్రామాలు ఆడిన రైతులు, ప్రజలు నమ్మె స్థితిలేలేరన్నారు. కొంత మంది రైతులకు సాంకేతిక లోపంగా మూలంగా రుణమాఫీ కాలేదని త్వరలోనే అర్హులైందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలే తప్ప బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపొవద్దన్నారు. సమావేశంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, నాయకులు రాజేష్, సంపత్,భూపతిరెడ్డి, సురేందర్, కనకయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సారూ...మమ్మల్ని విడిచి వెళ్లొద్దు

**విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయుల భావోద్వేగం**

**చిన్నశంకరంపేట,ఆగస్టు 22,ప్రభాతవార్త:** విద్యార్థి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి ఎదుగుదలలో గురువుల పాత్ర ఎనలేనిది. విద్యాబుద్ధులను నేర్పించే క్రమంలో గురువులు విద్యార్థులతో ఆత్మీయ బంధం ఏర్పడుతుంది, తమకు ఎంతో ప్రేమగా పాఠాలు చెప్పే టీచర్ తమను వదిలి వెళ్తుంటే ఆ చిన్ని హృదయాల బాధ కన్నీటి ధారగా మారింది. వారితో వారి తల్లితండ్రులు కూడ బావోద్వేగానికి లోనయ్యారు. మండల పరిధి మల్లుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న,నరేష్‌లు ఇటీవల జరిగిన బదిలీలలో వేరే ఊరికి వెళ్లారు. గురువారం గ్రామస్తులు,విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల పాదాలకు క్షీరాభిషేకం చేశారు. తమను విడిచి వెళ్లకూడదని, మా పాఠశాలలోనే ఉండాలని విద్యార్థులు బోరున విలపించారు. పాఠశాలకు బదిలిపై వచ్చిన ఉపాధ్యాయులు భాగ్య,మాదవిలు మీకు మంచి పాఠాలను బోధిస్తారని, మీ భాగోగులను చూసుకుంటారని విద్యార్థులకు నచ్చచెప్పి పాఠశాల నుండి వారు వెళ్లిపోయారు.

## సిసి కెమెరాల సహాయంతో నిందితులను త్వరగా పట్టుకోవచ్చు : ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** సీసీ కెమెరాల సహాయంతో నిందితులను త్వరగా పట్టుకోవచ్చని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కొల్చారం పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనికీ చేసి పరిసరాలను పరిశీలించారు. సిబ్బంద పనితీరును ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఏడు పాయల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, హత్యోదంతాలు వెలుగు చూస్తున్నాయని, ప్రతి సంవత్సరం 20 నుంచి 25 కేసులు నమోదు అవుతున్నాయరి, ఇలాంటి సంఘటనలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మవొద్దు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మవొద్దని..సైబర్ నేరాలకు కేటుగాళ్లు పాల్పడుతున్నారని డా॥సీపీ అనురాధ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందన్నారు. డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనూనిస్తున్నారని తెలిపారు.

## ఝరాసంగంలో చెత్త తొలగింపు

**ఝరాసంగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి కొత్త సత్రం పరిసరాలను అపరిశుభ్రంగా మారడం, కాలు వలు నిండి రోడ్లపై ప్రవహించడాన్ని 'ప్రభాతవార్త' గురువారం ప్రచురిం చిన ఝరాసంగంలో భారీ వర్షం-నిండిన కాలువలు కథనానికి అధికా రులు స్పందించారు. కొత్త సత్రం పరిసరాల్లోని మురుగుకాల్వలను పరి శుభ్రం చేయించడంతోపాటు రోడ్డుపై చెత్తను పంచాయితీ కార్యదర్శి సరస్వతి పంచాయితీ కార్మికులతో తొలగింప చేయించారు. సత్రం పరిసరాలను పరిశుభ్రంగా మారడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టండి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలుచేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరబాద్‌లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో పాటు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే గూడెం మహిప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్య, లక్ష్మి కాంతారావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరుల సీఎం రేవంత్‌రెడ్డినని కలిసి వర్గీకరణపై చర్చించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ విధానాన్ని అమలు చేస్తే దళిత జాతికి పూర్తి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

## రుణమాఫీపై కాంగ్రెస్‌ది పొంతనలేని మాటలు

**-బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుందని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్‌లో గురువారం హెడ్‌పోస్ట్ ఆఫీస్ వద్ద రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించం జరిగింది.ముందుగా మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పార్టీ పట్టణ కన్వీనర్, కౌన్సి లర్ ఆంజనేయులు, నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్నాలో పాల్గొన్నారు.

ఈ సందర్భం గా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. లక్షలాది మంది రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందేవిధంగా బిఆర్ఎస్ తరపున ప్రభు త్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకిచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి, కండెల సాయిలు, జుబేర్ అహ్మద్, మున్సి పల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, విశ్వం, రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, చంద్రకళ, వివిధ మండలాల పార్టీ అధ్య క్షులు అంజాగౌడ్, రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలాగౌడ్, రైతుబంధు మాజీ మండలఅధ్యక్షుడు గడీల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రం, నాయకులు చింతల నర్సింలు, ప్రభురెడ్డి, సాంగ శ్రీకాంత్, సాప సాయిలు, ముకుందం, పాపయ్య, రుక్మాచారి, అర్జున్, ఫాజిల్, సాయాగౌడ్, కృష్ణాగౌడ్, సాయిలు, కిరణ్, అర్జున్, చందు పాషా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఎంపిడిఓకు ఫిర్యాదు

**-గ్రామంలో విచారించిన ఎంపిడిఓ**

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామంలో అభివృద్ధి పనులను ప్రోత్సా హించాల్సిన పంచాయితీ కార్యదర్శి రాజకీయాలను ప్రోత్సాహిస్తున్నాడంటూ గ్రామస్థులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివ రాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పోచారం గ్రామ పంచాయితీ కార్య దర్శి శ్రీనివాస్‌రెడ్డి విధులలో నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయాలు చేస్తున్నాడంటూ గ్రామస్థులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఎంపిడిఓ ఆనంద్ మేరికి గ్రామానికి చేరుకుని ప్రజల నుంచి వివరాలు సేకరించారు. గ్రామంలో గత ఐదేళ్లుగా పరిశుభ్రత పట్ల అలక్ష్యంగా ఉండటం, అభివృద్ధికి ఆమడ దూరం లో ఉంటున్నాడని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామంలో కొందరిని అన అను చరులుగా మార్చుకుని రాజకీయాలు చేస్తున్నాడని, పంచాయితీ కార్మికులకు అందించాల్సిన వేతనాలు సక్రమంగా పూర్తి స్థాయిలో అందించకుండా కోతలు విధిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాడన్నారు. తనకు అనుచరులుగా ఉన్న వారిని పంచాయితీ కార్మికులకు నమోదు చేసి వారు పంచాయితీలో ఎలాంటి పనులు చేయకున్నా వేతనాలు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శిని వెంటనే బదిలీచేయాలని గ్రామస్థులు ఎంపిడిఓకు వినతిచేశారు. గ్రామంలో చేపట్టిన విచారణలో ఎంపిఓ శ్రీకాంత్, పిఆర్ఏఈ శశికుమార్ ఉన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**కోట్‌పల్లి ఆగస్టు, 22 ప్రభాతవార్త;** రాజ్యాంగం అమలులోకి వచ్చి పదిహేళ్లలోనే 14, సంవత్సరం వయస్సు గల బాలలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలనే లక్ష్యం లేదని అందరికీ విద్యా అందని ద్రాక్ష అయ్యిందని టీఎస్‌యుటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి, బార్వాద్, కరీంపూర్, కంకణాలపల్లి, మల్‌చేట్‌పల్లి, రాంపూర్, కోట్‌పల్లి పాఠశాలలో సంఘం సభ్యత్వం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. రాజ్యాంగం ద్వారా బాధ్యతగా అందించాల్సిన విద్యా హక్కు మారడానికి ఆరు దశాబ్దలు పట్టిందని అయినా చట్టం పేదలకు చుట్టం కాదనే సత్యాన్ని బాల బాలికల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009, తేట తెల్లం చేసిందని విద్యా కమీషన్లు చెప్పిన సిఫారసులు కాగితాలకే పరిమితం అయ్యాయని కీలక సిఫార్సులు చేసిన కొఠారీ కమిషన్ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని చెప్పిన మాటలు గ్రంధాలలోనే అందంగా నిక్షప్తం చేయబడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా టీఎస్‌యుటీఎఫ్ కమిటీ సభ్యులు యం, ప్రభాకర్, కోట్‌పల్లి మండల టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, కె,రాజు, నర్సిములు, రాజశేఖర్, వెంకట్ నర్సింహరెడ్డి, గోపాల్,రాంచంద్రయ్య, ఏ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు,

